# వేదిక పరిచయం

సోదరీ సోదరులారా!

మానవజాతి నేడున్న నాగరికతను, సంస్కృతిని పొందటానికి కొన్ని వేల సంవత్సరాల కాలం పట్టింది. అజ్ఞాన దశలో ప్రకృతిలోని వింతలకు, భీభత్సాలకు కారణాలు తెలియక ఏర్పరచుకున్న మూఢభావాలే ఆరాధనలకు మతం పుట్టుకకు దారితీసాయి. మతాన్ని బలపరిచే సాహిత్యం, ఆచారాలు, చట్టాలు, పాలనా వ్యవస్థలు ఎన్నో వచ్చాయి. మనిషి వివేచనా శక్తిని, స్వేచ్ఛను, క్రియాశీలతను మతం నిరోధించడాన్ని సహించలేని ఆలోచనాపరులు పూర్వం నుండి దానిపై పోరాడుతూ వస్తున్నారు. విజ్ఞానం, ప్రజాస్వామ్యం, మానవత్వం సంఘంలో పెరుగుతున్న కొద్దీ మతం పట్టు సడలిపోసాగింది. మనిషి అభివృద్ధినే అన్నిటికీ ప్రమాణంగా చేసుకోవాలని, ఏ ప్రణాళికలైనా, ప్రయోగాలైనా, పరిపాలనలైనా, ఆ ఆలోచనలతోనే సాగాలని చెప్పే 'మానవ వాదం' (Humanism) ఈనాడు ప్రపంచమంతా విస్తరిస్తూ ఉంది. సాంఘిక, ఆర్థిక, రాజకీయాది వ్యవస్థలలో ప్రజాస్వామిక విలువలు పెరగాలని, మానవీయ దృష్టిలేని ఏ రంగమైనా, వ్యవస్థ అయినా ప్రజలకు మేలు చేయలేదని మానవవాదం చెబుతుంది. కులతత్వం, మత పెత్తనం, మూఢనమ్మకాలు, వివక్షతలు, అసమానతలతో నిండియున్న మన సమాజానికి అదే సరియైన మార్గం చూపుతుంది.

ఈ అవగాహనతోనే మానవ వికాస వేదిక ఏర్పడింది. 2004 సెప్టెంబర్ 12న హైదరాబాదులో రూపుదాల్చిన ఈ 'వేదిక' లో గత రెండు దశాబ్దాలనుంచి నాస్తిక, హేతువాద ఉద్యమాలలోను, ఇతర ప్రజా సంఘాలలోనూ నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలు ఉన్నారు. వ్యక్తుల మానసిక (జ్ఞాన) వికాసానికి, జీవన వికాసానికి అవసరమైన కార్యక్రమాలతో లౌకిక, ప్రజాస్వామిక భావాలను, శాస్త్రీయ దృక్పథాన్ని, నైతిక మానవీయ విలువలను సమాజంలో పెంచటానికి ఈ వేదిక కృషి చేస్తుంది. బాలల హక్కులను, మహిళా సాధికారతను ప్రచారం చేస్తుంది. దైవ విశ్వాసాన్ని, అజ్ఞానాన్ని ఆసరా చేసుకొని ప్రజలను అనేక రకాలుగా దగా చేస్తున్న అవతారమూర్తుల అసలు రూపాలను బయటకు లాగుతుంది. బాణామతి, మంత్రాలు, వాస్తు, జ్యోతిష్యం వంటి మూఢనమ్మకాలపై నిరంతరం పోరాడుతుంది. ప్రజాస్వామిక ఆర్థిక విధానాల అమలు కోసం ఉద్యమిస్తుంది. ఇలాంటి ఆశయాలతో ఏకీభవించే వ్యక్తులతోను, సంఘాలతోను, ఈ వేదిక కలిసి నడుస్తుంది.

మానవవాదం అవసరాన్ని ఈనాడు ప్రజల్లో ప్రచారం చేయడానికి 'మానవవాదం-నేటి ఆవశ్యకత (The need of Huminism today)' అనే ప్రధానాంశంతో మానవ వికాస వేదిక ఈ సభలను నిర్వహిస్తోంది. ఆసక్తిగల వారు ఈ ఆహ్వానాన్ని అందుకొని విచ్చేసి సభలను జయప్రదం చేయగోరుతున్నాము. ఆర్థికంగా మీ సహకారం అందించి మా ప్రయత్నాన్ని ప్రోత్సహించ గోరుతున్నాము.

\- రాష్ట్ర కమిటీ.

## 11-01-2005

### ఉదయం 11 గంటలకు ప్రారంభ సమావేశం

| | | |
|---|---|---|
| స్వాగతం | : | జె. శ్రీనివాస్ |
| సభాధ్యక్షులు | : | **యన్. విక్రమ్,**<br>మానవ వికాస వేదిక. |
| ప్రారంభోపన్యాసం | : | పద్మభూషణ్ **డా॥ పి. యమ్. భార్గవ,** శాస్త్రవేత్త<br>వ్యవస్థాపక డైరెక్టర్,సి.సి.యమ్.బి., |
| ప్రసంగ అంశం | : | **మానవవాదం-నేటి ఆవశ్యకత** |
| ప్రత్యేక ఆహ్వానితులు | : | **బాబు గోగినేని,**<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,I.H.E.U.(LONDON) |
| ముఖ్య సందేశకులు | : 1. | **బి. ప్రేమానంద్,** కన్వీనర్,<br>భారత హేతువాద సంఘాల సమాఖ్య. |
| | 2. | **డా॥ యన్. ఇన్నయ్య,** కో-ఆర్డినేటర్,<br>నాస్తిక, హేతువాద,మానవవాద సంఘాల సమాఖ్య |
| | 3. | **టి.వి. రమణ మూర్తి,** ఎడిటర్, విజయవిహారం. |

అనంతరం సంస్థ ప్రణాళిక, చిహ్నం, మాసపత్రికల ఆవిష్కరణలు, మిత్ర సంఘాల ప్రతినిధుల సందేశాలు ఉంటాయి.

### సాయంత్రం 2 గంటల నుండి 5 గంటల వరకు

| | | |
|---|---|---|
| సభాధ్యక్షులు | : | **బి. స్వరాజ్య లక్ష్మి,**<br>మానవ వికాస వేదిక. |
| 1. వక్త | : | **మల్లాది సుబ్బమ్మ,**<br>ప్రముఖ మహిళా ఉద్యమ నేత. |
| అంశం | : | **మహిళా సమస్యలు - మానవవాదం** |
| 2. వక్త | : | **డా॥ జయప్రకాష్ నారాయణ్,**<br>జాతీయ సమన్వయ కర్త, లోక్‌సత్తా. |
| అంశం | : | **ప్రజాస్వామ్య వ్యాప్తిలో మానవవాదం** |
| 3. వక్త | : | **రవిప్రకాష్,** టి.వి.- 9 ఛానెల్ |
| అంశం | : | **అవతారమూర్తుల అసలు రూపాలు** |

### సాయంత్రం 5 గం. నుండి 8 గం. వరకు
### మ్యాజిక్, కళా రూపాల ప్రదర్శనలు